బంగారు తాపడం చేసిన దివ్య విమాన గోపురం

నెరవేరిన కేసీఆర్ 'స్వర్ణ' సంకల్పం

- బంగారుమయమైన యాదగిరీశుడి విమాన గోపురం
- వైభవంగా మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవం
- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, ప్రముఖులు

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు సంకల్పం నెరవేరింది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ దివ్య విమాన గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తున్నది. ఈ అద్భుత ఘట్టం ఆదివారం ఆవిష్కృతమైంది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ప్రధాన ఆలయ దివ్య విమాన గోపురాన్ని బంగారంతో తాపడం చేయాలని కేసీఆర్ భావించారు. 2022 సెప్టెంబర్ 20న స్వయంగా కుటుంబ సమేతంగా దర్శించుకొని, కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందించారు. బంగారు తాపడం కోసం విరాళాలు ఇవ్వాలని గతంలోనే పిలుపునిచ్చారు. దీంతో అనేకమంది ప్రముఖులు, భక్తులు స్వామివారికి పసిడిని సమర్పించారు. నవంబర్ 15న గోపురానికి స్వర్ణ తాపడం రేకులు అమర్చే పనులు ప్రారంభించగా ఇటీవల పూర్తయ్యాయి. విరాళాలతోపాటు ఆలయ వనరులతో కలిపి 68 కిలోల బంగారంతో 50.5 అడుగుల ఎత్తు, 10,759 చదరపు అడుగుల వైశాల్యంతో బంగారు రేకులను అమర్చారు. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణ కూటములు, 16 ముఖ శాలలు, 4 మహా నాసికాలు, 24 కేశమూర్తి, 4 తార్క్ష్య, పక్ష్య, గరుడ, సుపర్ణ మూర్తులు, 4 వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, 5 నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి. ఈ గోపురం దేశంలోనే ఎత్తయినదిగా రికార్డు సృష్టించింది.

వైభవంగా మహా కుంభాభిషేకం

ఆలయంలో దివ్య స్వర్ణ విమాన గోపురం మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11.54 గంటలకు వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి దివ్య మంగళ శాసనాలతో ఆగమశాస్త్రం ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. మూలా నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శ్రీసుదర్శన లక్ష్మీనరసింహస్వామివారికి గోపురాన్ని అంకితం చేశారు. సుదర్శన చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా సంప్రోక్షణ అనంతరం త్రితల రాజగోపురం నుంచి ప్రధాన ఆలయంలోకి చేరుకున్నారు. స్వయంభూ పంచ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ముఖ మండపంలో చతుర్వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో భాస్కర్ రావు స్వామివారి ప్రసాదంతోపాటు చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామెల్, వేముల వీరేశం, బాలునాయక్, సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

టెస్టులేవ్.. రక్షణ చర్యలేవ్ !

- ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు అన్నీ అనామతు పరీక్షలే
- లోతైన అధ్యయనాలు, నిపుణుల సలహాల్లేవ్
- ప్రమాదకర జోన్ అని తెలిసి కూడా నిర్లక్ష్యం
- వెరసీ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో భారీ ప్రమాదం
- కాంగ్రెస్ ఆర్భాటంతో ప్రమాదంలో 8 ప్రాణాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): ఎస్సెల్బీసీ సొరంగం ప్రమాద ఘటనకు సంబంధించి కీలక అంశాలు తెరమీదకు వస్తున్నాయి. ఎలాంటి పరీక్షలు, అధ్యయనాలు చేయకుండానే పనులు హడావుడిగా ప్రారంభించినట్టు అర్థమవుతున్నది. కేవలం నిర్మాణ కంపెనీ అనామతు పరీక్షలతోనే పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తున్నది. అందువల్లే ప్రమాదం జరిగిందని కార్మిక వర్గాలు, ఇంజినీర్లు, జియాలజిస్టులు వెల్లడించారు. డేంజర్ జోన్‌లో చేపట్టాల్సిన రక్షణ చర్యలను కూడా ప్రభుత్వం, అధికారులు చేపట్టలేదని వివరిస్తున్నారు. పూర్తిగా కంపెనీ చెప్పిందే వేదం అన్నట్టుగా వ్యవహరించడంతోనే ఈ దుస్థితి వచ్చిందని నిపుణులు చెప్తున్నారు. ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ టన్నెల్‌లో ప్రస్తుతం పనులు కొనసాగుతున్న 14 కిలోమీటర్ల ప్రాంతం సున్నితమైందని, అత్యంత ప్రమాదకరమైందని ఇంజినీర్లు చెప్తున్నారు. దాదాపు 8 మీటర్ల మేరకు షియర్ జోన్ ఉందని చెప్తున్నారు. భూమి పొరల్లో భౌతిక ఒత్తిళ్లకు గురై, రాళ్లభాగాలు తేలికగా సర్దుబాటవడం, రాతి ఆకృతులు మారిపోవడం, చీలికలు ఏర్పడి పూర్తిగా పటుత్వాన్ని కోల్పోయే ప్రాంతాన్ని షియర్‌జోన్ అంటారని తెలిపారు. ఫలితంగా భూమి ప్రకంపనలకు గురవుతుంటుందని వివరించారు. సొరంగ నిర్మాణాల వైఫల్యాలకు ప్రధానంగా ఇలాంటి జోన్లే కారణంగా నిలుస్తాయని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఆ జోన్ ఉందని తెలుస్తున్నది. అలాంటి జోన్లలో సొరంగ నిర్మాణాలను చేపట్టే సమయంలోనే చాలా రకాలుగా అధ్యయనాలు చేయాల్సి ఉంటుందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్తున్నారు.

కంపెనీ చెప్పిందే వేదం

ప్రమాదం జరిగిన ప్రాంతంలో షియర్‌జోన్‌కు సంబంధించిన అధ్యయనాలు చేయలేదని స్థానిక సైట్‌ఇంజినీర్లు, భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. నిర్మాణ కంపెనీ పరీక్షలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్టు చెప్తున్నారు. నామమాత్రంగా జియాలజికల్ సర్వే మాత్రమే నిర్వహించారని తెలుస్తున్నది. ప్రమాదం జరిగిన చోటు నుంచి భారీగా సీపేజీ వస్తున్నదని, అందుకు అనుగుణంగా డీవాటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయలేదని చెప్తున్నారు. భూమిపొరల్లో నీటి ఒత్తిడిని నివారించేందుకు సీపేజీ పరిమాణాన్ని బట్టి డ్రైనేజీ రంధ్రాలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా అది చేయలేదని, అదీగాక చేసిన డ్రైనేజీ రంధ్రాలు కూడా పూడుకుపోకుండా కేసింగ్ వేయాల్సి ఉంటుంది. ఆ పని కూడా చేయలేదని ఇంజినీర్లు వెల్లడిస్తున్నారు. షీర్‌జోన్‌కు అనుకూలమైన రీతిలో ప్రత్యేకంగా ఎంపిక చేసిన విధానంలో గ్రౌటింగ్ చేయాల్సి ఉంటుందని తెలుపుతున్నారు. ఆయా పరీక్షలు, నిపుణుల ఆధ్వర్యంలో లోతైన అధ్యయనాలు చేయడం ఖర్చుతో కూడుకున్న పని అని, ఆ ఖర్చును తప్పించుకునేందుకు కంపెనీ నామమాత్రపు పరీక్షలను నిర్వహించి పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని కార్మికులు, ఇంజినీర్లు విమర్శిస్తున్నారు. పటిష్ట రక్షణ చర్యలు, గ్రౌటింగ్ నిర్వహించకుండా పనులు చేయడం వల్లే మట్టి, సిమెంట్ కుప్పలు కూలిపోయాయని వివరిస్తున్నారు. నిర్మాణ వైఫల్యానికి, ప్రస్తుత ప్రమాదానికి ప్రధానంగా కనీస పరీక్షలు, అధ్యయనం చేయకుండా పనులను చేపట్టడమే కారణమని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు, ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. అత్యంత ఆర్భాటంగా చేపట్టిన సొరంగ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిపుణులను ఏర్పాటు చేయలేదని, పూర్తిగా కంపెనీకే వదిలేసిందని వివరిస్తున్నారు. సంక్లిష్ట సొరంగ నిర్మాణ పనులకు సంబంధించి నిపుణులను నియమించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేదికాదని తెలుపుతున్నారు.

ఏయే పరీక్షలు చేయాల్సి ఉండే

సెస్మిక్ టోమోగ్రఫీ
భూమిలోని రాళ్ల దృఢతను అంచనా వేయడం

గ్రావిటీ సర్వే
భూమి పొరల్లోని మార్పులను అర్థం చేసుకోవడం

మ్యాగ్నెటిక్ సర్వే
భూమి ఉష్ణోగ్రతలతో వాటిల్లే మార్పులను గుర్తించడం

రెసిస్టివిటీ టెస్టింగ్
భూమిలోని నీటి నిక్షేపాలు, ప్రవాహరీతులు తెలుసుకోవడం

స్ట్రెయిన్ గేజ్
భూపొరల్లో ఒత్తిడిని ట్రాక్ చేయడం

బోర్‌హోల్స్ సర్వేలు
భౌగోళిక నమూనాపై సమాచారం సేకరించడం

చెప్పులతో ఆలయంలోకి కాంగ్రెస్ నేతలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 23 : యాదగిరిగుట్ట దివ్య విమానగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హంగామా చేశారు. విమాన గోపురంపైకి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లగా.. ఆయనతో వచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు సీఎం సెక్యూరిటీ సిబ్బంది అనుమతిని నిరాకరించారు. పైకి వెళ్లేందుకు ఎందుకు అనుమతి ఇవ్వరని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. పవిత్రంగా స్వామివారు విహరించే తిరుమాడ వీధుల్లో చెప్పులతోనే సంచరించారు. పలువురు చెప్పులు వేసుకునే ఆలయంలోకి ప్రవేశించారు.

శిథిలాల తొలగింపునకు నెలరోజులు?

టీబీఎంను కట్ చేస్తేనే శిథిలాలు బయటకు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): ఇదిలా ఉంటే టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారిని రక్షించాలంటే టీబీఎం (టన్నెల్ బోరింగ్ మిషన్)ను పూర్తిగా కట్ చేయాల్సిందేనని ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు చెప్తున్నారని తెలుస్తున్నది. శిథిలాల తొలగింపునకు దాదాపు నెల రోజుల సమయం పడుతుందని, అప్పుడుగాని లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురాలేమని స్పష్టంచేసినట్టు సమాచారం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 14 కిలో మీటర్ల ప్రాంతంలో ప్రమాదం జరిగితే అక్కడి నుంచి దాదాపు 500 మీటర్ల వరకు మట్టి, సిమెంట్ రింగుల శిథిలాలతో సొరంగం మూసుకుపోయిందని తెలుస్తున్నది. ఇదే ఇప్పుడు సహాయ చర్యలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. సాధారణంగా సొరంగంలోకి వెళ్లేందుకు, కార్మికులను, యంత్ర పరికరాలను తరలించేందుకు రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వేరే భారీ యంత్రాలు కూడా లోపలికి తీసుకుపోయే అవకాశం లేకుండా పోయింది. కూలిపోయిన శిథిలాలను తరలించాలంటే ప్రస్తుతం ఏకైక మార్గం రైల్వేట్రాక్. ఆ మార్గంలోనే శిథిలాలను బయటకు తీసుకురావాల్సి ఉంది. ట్రాక్ కూడా దాదాపు 2 కిలోమీటర్ల వరకు పూర్తిగా నీటిలో మునిగిపోయిందని, నడుము లోతు నీరు, బురద పేరుకుపోయిందని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వివరిస్తున్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కరెంటును కూడా పునరద్ధరించలేదు. ప్రస్తుతం శిథిలాలను తొలగించడం ఒక సవాలైతే, వాటిని బయటకు తీసుకురావడం మరో సవాలు అని అంటున్నారు. అదీగాక శిథిలాలు మొత్తంగా టీబీఎంపై పడిపోగా, అది పూర్తిగా ధ్వంసమైందని తెలుపుతున్నారు. టీబీఎంను కట్ చేస్తే కానీ శిథిలాల తొలగింపు సాధ్యం కాదని తెలుపుతున్నారు. ప్రస్తుతం సొరంగం లోపల నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులను చూస్తే దాదాపు నెల రోజుల సమయం పడుతుందని వివరిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఎస్ఎల్‌బీసీ ఘటనపై సీఎం సమీక్ష

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన, సహాయ చర్యలపై సీఎం రేవంత్ సమీక్షించారు. సీఎంవో కార్యాలయం ఆదివారం సాయంత్రం ప్రకటన విడుదల చేసింది. సహాయ చర్యలను పర్యవేక్షించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావును, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులతో సీఎం మాట్లాడి వివరాలను తెలుసుకున్నారని పేర్కొంది. అదేవిధంగా కార్మికులను రక్షించేందుకు అన్నివిధాలుగా ప్రయత్నాలను కొనసాగించాలని అధికారులను సీఎం ఆదేశించారని సీఎంవో ప్రకటనలో వెల్లడించింది.

బీటీపీఎస్ మరమ్మతులు ఇంకెన్నాళ్లు?

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో విద్యుత్తు గరిష్ఠ డిమాండ్ నమోదవుతున్నది. డిమాండ్‌కు తగిన కరెంటు ఉత్పత్తి సామర్థ్యం లేకపోవడంతో ప్రభుత్వం కోతలు విధిస్తున్నది. కానీ ప్రభుత్వం మాత్రం విద్యుత్తు ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించడం లేదని నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో జరుగుతున్న మరమ్మతు పనుల్లో జాప్యమే నిదర్శనమని మండిపడుతున్నారు.

జూన్ నుంచి పనుల జాడేదీ!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని బీటీపీఎస్ యూనిట్-1లో నిరుడు జూన్ 29న భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్తు ఉత్పత్తిచేసే జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. అప్పట్నుంచి 270 మెగావాట్ల విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. యూనిట్-1 పునరుద్ధరణకు సమయం పట్టనుందని తెలుస్తున్నది.

పనులు త్వరగా పూర్తి చేయాలి: భట్టి

బీటీపీఎస్‌లో మరమ్మతులపై జెన్‌కో అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి ఆదివారం ప్రజాభవన్‌లో సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు.

ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తేతెలంగాణ): శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగ మార్గమని, 20సార్లు మార్పులు చేయడంతో అంచనాలు పెరిగి ఆలస్యం జరిగిందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పనుల జాప్యంతో పైకప్పు స్లాబు తుప్పుపట్టి ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. 2007, 2015లో కృష్ణానది పరివాహక ప్రాంతాలను సీపీఐ బృందం సందర్శించినప్పుడు శ్రీశైలం సొరంగమార్గం త్వరగా పూర్తిచేసి నల్లగొండ జిల్లాకు నీరందించాలని సూచించామని గుర్తు చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని యుద్ధ ప్రాతిపదికన రక్షించాలని కోరారు.

'జియోలాజికల్' నిర్లక్ష్యంతోనే ప్రమాదం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తేతెలంగాణ): శ్రీశైలం ఎడమగట్టు టన్నెల్ పనుల్లో జియోలాజికల్ సర్వే అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిదిమందిని క్షేమంగా బయటికి తీసుకురావడానికి వెంటనే చర్యలను చేపట్టాలని కోరారు. ఊటనీరు రిజర్వాయర్‌లోకి రాకుండా కట్టడి చేయాలని ఆయన కోరారు. ఇంజినీరింగ్ నిపుణుల సలహాలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. టన్నెల్ లోపల ఎప్పుడూ ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచడంతోపాటు.. ఘటనపై నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2024-25 NOTICE FOR PRIVATE SALE OF GOLD 21/02/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-03-2025 as shown below:

Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad- 500 004, Ph.040-23322966:- 13326400007567,13326400012849,13326400006494,13326400012609,13326400011874,13326400012583, 13326400012963,13326400012617,13326400013722,13326400005819,13326400014290,13326400010371,13326400011809,13326400006379,13326400012971, 13326400007518,13326100097736,13326400013623,13326400006734,13326400012872,13326400012393,13326400006411,13326400006742,13326400005918, 13326400012526,13326400012823,13326400013086,13326400011437,13326400012567,13326400012948,13326400013102,13326400013110,13326400010199, 13326100095821.**Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad- 500 082, Ph. 04023357575:-** 14736400036276,14736400040500,14736400051895,14736400045327,14736400036292,14736400042803, 14736400051879,14736500012714,14736400044429,14736400042738,14736400051887,14736400050269,14736400044437,14736400042746,14736400049378, 14736500012722,14736400045137,14736400045277,14736400052133,14736400048768,14736500011831,14736500012102,14736400052307,14736400048784, 14736500011617,14736500013951,14736500012573,14736400048776,14736500012474,14736500011971,14736400044320,14736400048792,14736400042670, 14736500011567,14736400052497,14736400048057,14736400046994,14736500011732,14736400052505,14736500012805,14736500011948,14736400051283, 14736400052588,14736500012862,14736400050285,14736400051275,14736400040286,14736500012888,14736500011898,14736500012326,14736400040294, 14736400047919,14736500011955,14736500012243,14736400040302,14736400045822,14736500012904,14736500012342,14736400044643,14736400053644, 14736500011781,14736500015493,14736400048909,14736400054428,14736500012433,14736500012367,14736400052984,14736400054386,14736500011963, 14736500012383,14736500012698,14736400054394,14736400040831,14736500012441,14736400045335,14736400052034,14736400041094,14736400043793, 14736400052711,14736400052554,14736400053180,14736400053511.
Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:- 15556400031732,15556400036996,15556400032318,15556400031740,15556100284243,15556400037580,15556400032748,15556400033225,15556500006402, 15556400032771,15556500007350,15556500007996,15556400036640,15556500007426,15556500006576,15556400007376,15556400037283,15555600001222, 15556400030056,15556500006824,15556400039529,15556400037259,15556500007780,15556400027672,15556400037267,15556500006832,15556400031013, 15556400037275,15556500007160,15556400033357,15556400038307,15556400033605,15556500006980,15556500006899,15556500006923,15556500008283, 15556500007194,15556500006956.**Br. Hyderabad/Banjara Hills: 8-2-293/82/564/A-43, Ground Floor, Prasanthi Towers,Road No.92, Jubilee Hills,Hyderabad, Telangana-500 096, Ph no. 040-419230220:-** 18436100091566,18436100091210,18436100091228.
Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075:- 15696400039986,15696400038681,15696100630860,15696500007818,15696400031850,15696400038707,15696100628997, 15696500007883,15696400041339,15696400038749,15696100632064,15696500011117,15696400041362,15696400039796,15696100630910,15696500007859, 15696100621927,15696100627569,15696100630928,15696500007958,15696100624129,15696400040596,15696100635851,15696500007966,15696400033856, 15696400036214,15696100635869,15696500007982,15696400034318,15696100635943,15696400035653,15696500008097,15696400034755,15696400037584, 15696400038376,15696500008832,15696400035836,15696100629771,15696400040786,15696500008113,15696400035844,15696100623741,15696400038368, 15696500007776,15696400040471,15696400029581,15696100629862,15696500008006,15696400041123,15696400035646,15696100629870,15696500010614, 15696100622172,15696500008386,15696100631249,15696700011909,15696300389960,15696400041214,15696100631231,15696700011933,15696300390182, 15696400040992,15696100630589,15696700012634,15696300393772,15696400039085,15696700012600,15696400030324,15696300419056,15696400041206, 15696100628674,15696400034573,15696400037683,15696500008139,15696100628666,15696400034821,15696400037691,15696100631173,15696100629318, 15696400039010,15696700012055,15696100626017,15696400035802,15696500012792,15696500007990,15696500008121,15696400035794,15696400034359, 15696500007974,15696500008188,15696400035810,15696400041032,15696500007800,15696500011000,15696400035786,15696100631355,15696500007933, 15696500011182,15696400035760,15696100633393,15696400041131,15696500010903,15696400035745,15696500008469,15696500008402,15696500008238.
Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Medak, Telangana-502 032, Ph no. 08455281145 :- 16056100282775,16056400073296,16056400087288, 16056100282965,16056400076646,16056400093997,16056300089475,16056400083881,16056400095000,16056300118639,16056400084152,16056400095091, 16056300140591,16056400085548,16056400097022,16056400048629,16056400085662,16056400097030,16056400064022,16056400085795,16056400097048, 16056400064600,16056400086553,16056400097402,16056400064618,16056400086728,16056400097717,16056400064634,16056400086835,16056400106823.
Br. Hanamkonda: No: 2-6-1045/1/B, KLN Reddy Colony Hanamkonda, Main Road, Warangal, Telangana- 506 001 Ph: 7774055586:- 23426400003471,23426400003661,23426400007183,23426400007191,23426400007209,23426400005492,23426400006003,23426400005823, 23426400007035,23426400002606,23426400002655,23426400005567,23426400005658,23426400005120,23426400007084.
Br. Sangareddy: Elevated Ground Floor, Shri. Rajarajeshwari Castle, Plot No.5, Tirumala Enclave, Sy No.2, Pothireddypally, Sangareddy, Telangana-5020321:- 23536400004863,23536400006462,23536400006546.
Br. Mahabubnagar: H No.10-5-87/2A, Plot No, 4 & 13, Srinivas Colony, Yenugonda Street, Mahabubnagar, Telangana - 509 001:- 23986400002047,23986400002054,23986400003706,23986400003938,23986400004514,23986400004878,23986400005255,23986400005263,23986400005305, 23986400005768,23986400005834,23986400007558,23986400007566,23986400007574,23986400007988,23986400008192,23986400008697,23986400008788, 23986400009596,23986400009786,23986400010438,23986400011022.
Br. Suryapet: SRK Estate, Bypass Road, Near Sri Chaitanya School, Vidyanagar, Suryapet, Telangana-508 213, Ph No. 08684223340:- 23636400022871,23636400019364,23636400030189,23636400011130,23636400026781,23636400011189,23636400021816,23636400012849,23636400027003, 23636400023200,23636400027516,23636400026310,23636400027763,23636400030007,23636400022335,23636400021659,23636400021618,23636400025296, 23636400029231,23636400009118,23636400019505,23636400022814,23636400021550,23636400022889,23636400022996,23636400021980.
Br. Hyderabad / Mehdipatnam: Elevated Ground Floor, MM Heights, Khader Bagh Road, Karol Bagh Society, Mehdipatnam, Hyderabad- 500 028, Ph. 040 29302389:- 23896500000728,23896400011775,23896500000736,23896500000744,23896500000769,23896500000793, 23896400013417,23896400000984,23896400016626,23896100000482,23896400016634,23896500000561,23896500000587,23896500000603.
Br. Kompally: 1-115/BK-01,02, Kavi commercial complex, Bank Street, Bollarum Road, KomPally, Medchal Malkajgiri-500014:- 23706400004573,23706400005034,23706400004151,23706400005075,23706400004128,23706400006198,23706400008608,23706400007162,23706400010299, 23706400007170,23706400009721,23706400007212,23706400010307,23706400007949,23706400008046,23706400007931,23706400005083,23706400009622, 23706400005471,23706400009630,23706400005042,23706400009739,23706400005067,23706400009408.
Br. Hyderabad / Somajiguda: Shop No. 2 & 3 ,D No. 6-3-1092/A/G -2 & 3, Shanti Sikhara Complex, Somajiguda, Raj Bhavan Road, Hyderabad, Telangana- 500 082:- 25256400000492,25256400001003,25256400000302,25256400000427,25256400000435.
Br. Siddipet : #2-2-237, KRNR Road, Opposite to Integrated Market, Karim Nagar Road, Siddipet, Telangana- 502 103:- 24576400000296,24576400001310,24576400001823.
Br. Y. Junction / Kukatpally: Bansal Towers, Ground Floor# 11-6-54/4, Y Junction Kukatpally, Balanagar Main Road, Medchal Malkajgiri-500072:- 25016400001043,25016400001068,25016400001076,25016400001084,25016400001878,25016400001274,25016400000458.
Br. Hyd / Vengal Rao Nagar: D No.8-3-191/95, Vengal Rao Nagar, Hyderabad- 500 038:- 24716400001213,24716400000983, 24716400000678,24716400001288,24716400001270,24716400000538,24716400002872,24716400005321,24716100000945,24716400004365,24716400001064.
Br. Hyd / Hasthinapuram: Building No 8-6-906 on Plot Nos: A/1,B/1,C/1 & D1, Hastinapuram, Sagar Road, Beside Pochamma Temple, Ranga Reddy, Hyderabad, Telangana:- 24656400003951,24656400002037,24656400002052,24656400002870,24656400002888,24656400002573,24656400002581.
Br. Kamareddy : Ground Floor, #5-5-98.Beside Municipal Office, Kamareddy, Telangana- 503 111:- 24316400003473, 24316400003143, 24316400001147, 24316400001162.
Br. Hyd / Karmanghat: Ground Floor, H. No. 10-4-67/5, Dharmapuri Colony, Karmanghat, Hyderabad- 500 035:- 24866400004707,24866400001091,24866400002925,24866400001117,24866400003022,24866400000499.
Br. Kazipet: H No.1-1-651, Siddarthanagar, Kazipet Main Road, Kazipet, Hanamkonda, Telangana-506 003 :- 25566400000312,25566400000478,25566400000031,25566400000577.

Bangalore 21-02-2025 Vice President & Zonal Head